క్లుప్తంగా

పోడు పట్టాలు అందించాలి

పెనుబల్లి: కొండాయిగూడెం ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 2005లో అప్పటి ప్రభుత్వం 60 మందికి పట్టాలు ఇచ్చిందన్నారు. ఇంకా మిగిలిన 49 మందికి పట్టాలు ఇవ్వకుండా అధికారులు తిప్పుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఎస్‌కే ఉమ్మర్, వెంకటేశ్వర్లు, కుమారి, రాఘవమ్మ, నిర్మల, ఉమ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

ఏన్కూరు: బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి నునావత్ వీరు నాయక్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్ ఎదుట సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు 3 ఎకరాల భూమి, దళితబంధు ఇవ్వాలని తహసీల్దార్ ఖాసీంకు వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో బాలు, సీతారాములు, సక్రు, పాప, రజిని, శ్రీను, రామకృష్ణ పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ముదిగొండ: మండలంలోని వల్లభిలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న మూడు రోడ్లకు సర్పంచ్ పోట్ల కృష్ణ కుమారి సోమవారం శంకుస్థాపన చేశారు. జెడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజు నిధుల నుంచి మంజూరు అయిన వాటితో రహదారుల నిర్మాణం చేపడుతున్న ఆమె తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు కన్వీనర్ పోట్ల ప్రసాద్, రైతు కన్వీనర్ కొండల్‌రావు, ధనమూర్తి, పుల్లయ్య, మస్తాన్‌బి, కుటుంబరావు, సతీష్, వసంతరావు పాల్గొన్నారు.

దాసు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్

వైరా: దాసు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వైరాకు చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి గుజ్జు సుధాకర్ ఎన్నికయ్యారు. సోమవారం వైరాలో జరిగిన ఈ సంఘం సమావేశంలో ఆయన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దాసు సంక్షేమ సంఘం బాధ్యులు ఆయన్ని అభినందించారు. కార్యక్రమంలో రామకృష్ణ, కనకదుర్గ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తమిళనాడు గేదెలు మాకొద్దు

ఖమ్మంమయూరిసెంటర్: దళితబంధు మొదటి విడతలో తమకు కేటాయించిన తమిళనాడు గేదెలతో ఎలాంటి లాభం లేనందున, రెండో విడతలో వాటిని ఇవ్వొద్దని చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన లబ్ధిదారులు కోరారు. ఈమేరకు ఖమ్మంలో ఎస్సీ డీడీ సత్యనారాయణను సోమవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. తమిళనాడు గేదెల నుండి సేకరించిన పాలలో వెన్న శాతం తక్కువగా ఉండగా, పాలు విక్రయిస్తే కనీస ధర రావడం లేదని తెలిపారు.

నిత్యావసరాలు పంపిణీ


నిత్యావసరాలు అందజేస్తున్న ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు

ముదిగొండ: ముదిగొండకు చెందిన కట్టకూరు సాయి ఇటీవల మృతి చెందడంతో అతని భార్య మనీషా, ఇద్దరు పిల్లలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆమె నిండు గర్భిణీ కావడంతో చలించిన పలువురు దాతలు సాయమందించారు. వారితో పాటుగా ముదిగొండ ప్రెస్‌క్లబ్ కమిటీ తరుపున పాత్రికేయులు సోమవారం వారి ఇంటికి వెళ్లి మూడు నెలలకు సరిపడా నిత్యావసరాలను పంపిణీ చేశారు.

ల్యాప్‌ట్యాప్ వితరణ

కారేపల్లి: కారేపల్లి గ్రామానికి చెందిన పేద ముస్లిం విద్యార్థి షేక్ హనీఫ్ ఎంబీఏ విద్యను అభ్యసిస్తున్నాడు. కాగా.. సోమవారం కారేపల్లి జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ గౌసుద్దీన్, కమిటీ సభ్యుడు సయ్యద్ జావిద్‌లు ల్యాప్‌ట్యాప్ వితరణగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖలీల్‌ఖాన్, న్యాయవాది మహమ్మద్ పాషా, షేక్ మీరా, మున్వర్ పాషా, నసీర్, జాకీర్, షబ్బీర్, ముస్తాక్, తోయిబ్, కబీర్, అబ్దుల్ వహీద్, ఫిరోజ్, గౌస్, ఆసీఫ్ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం విజయవంతం

కొణిజర్ల: మండలంలోని సింగరాయపాలెంలో హైదరాబాద్ మలక్‌పేట్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు సహకారంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని వైరా సీఐ సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు కార్పొరేట్ వైద్య చికిత్సలు అందించడానికి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు, సర్పంచ్ అఫ్జల్‌బీ, దేవేందర్, శ్రీను, తిరుమలరావు, నరసింహారావు, బసవయ్య, యశోద ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

మండలానికి ఇన్‌చార్జ్‌లే దిక్కు!

- పలుశాఖల్లో వేధిస్తున్న సిబ్బంది కొరత
- కొరవడిన పర్యవేక్షణ – పడకేసిన పాలన
- ప్రజలకు అందని సేవలు


ఎర్రుపాలెంలోని పశువైద్యశాల



ఎర్రుపాలెం ఎంఈఓ కార్యాలయం

ఎర్రుపాలెం: మండలంలోని పశువైద్యం, విద్యుత్, విద్యాశాఖలకు ఇన్‌చార్జ్ అధికారులే దిక్కుగా మారారు. దీంతో ఆ శాఖల నిర్వహణ తీరు అంతంత మాత్రంగానే ఉంది. దీంతో పాలనపరమైన కార్యక్రమాలపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఇన్‌చార్జ్‌ల నిర్వహణలో పర్యవేక్షణ సరిగా లేక పాలన పడకేసింది. ప్రజలకు ఆ శాఖలకు సంబంధించిన సేవలు అందడం లేదు. ప్రభుత్వ శాఖల్లోని పోస్టులు భర్తీకి నోచుకోకపోవడంతో ప్రభుత్వం తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

ఆరు పశువైద్యశాలలకు ఒక్కరే డాక్టర్..

మూగ జీవాలకు సరిగా వైద్య సదుపాయం అందడం లేదు. మండలంలోని 33 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పేరుకు ఆరు పశువుల ఆస్పత్రులు ఉన్నాయి. అందులో తక్కెళ్లపాడు, ఎర్రుపాలెం, బనిగండ్లపాడు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, లక్ష్మీపురం, రేమిడిచర్ల, జమలాపురం గ్రామాల్లో సబ్ సెంటర్లు ఉన్నాయి. పీహెచ్‌సీలకు ముగ్గురు డాక్టర్లకు గానూ కేవలం ఒక్క కాంట్రాక్ట్ డాక్టరు మాత్రమే ఉన్నారు. మిగతా రెండింటికీ ఈసారే ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. ఈయన సెలవులో ఉంటే అత్యవసరస్థాయి వైద్యం దేవునికే ఎరుక.

ఎర్రుపాలెం మండలానికి ఇన్‌చార్జ్ ఎంఈఓనే..

మధిర, ఎర్రుపాలెం మండలాలకు ఒక్కరే మండల విద్యాశాఖాధికారి. ప్రభుత్వం విద్యాశాఖ పనితీరును పర్యవేక్షణ చేసేందుకు గానూ ప్రతి మండలానికి ఒక్కరూ విధిగా ఉండాల్సిందే. కానీ ఎర్రుపాలెం మండలానికి ఇన్‌చార్జ్ అధికారిగా మధిర ఎంఈఓ వై.ప్రభాకర్‌ను నియమించారు. ఈయన సిరిపురం జెడ్పీ పాఠశాల హెచ్‌ఎంగా కూడా పని చేస్తున్నారు. ఈయనకు రెండు మండలాల్లో అటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలపై పర్యవేక్షణ ఇబ్బందిగానే ఉంది. పర్యవేక్షణ కొరవడటంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. పలు పాఠశాలల్లో టీచర్లు అనధికారిక వాలంటీర్లను నియమించుకుని విధులకు డుమ్మా కొడుతున్నారనే ఆరోపణలున్నాయి.

సబ్‌స్టేషన్లు ఐదు.. ఏఈఈ ఒక్కరు

మండలంలోని అన్ని గ్రామాల్లోని వినియోగదారులకు విద్యుత్ సేవలు అందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం భీమవరం, మామునూరు, ఎర్రుపాలెం, వెంకటాపురం, ములుగుమాడు గ్రామాల్లో ఐదు విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేసింది. అయితే వీటి నిర్వహణకు ఇద్దరు ఏఈఈలను నియమించాల్సి ఉండగా మామునూరు ఏఈఈ శ్రీనివాసరావు ఇన్‌చార్జ్ అధికారిగా పని చేస్తున్నారు. సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో లైన్‌మేన్, జూనియర్ లైన్‌మేన్‌లు, సబ్‌ఇంజనీర్ పోస్టులు కూడా భర్తీకి నోచుకోలేదు.

పర్యవేక్షణ కష్టమే..



మండలానికి రెగ్యులర్ ఎంఈఓ లేకపోతే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పర్యవేక్షణ కష్టంగానే ఉంటుంది. పర్యవేక్షణ లోపంతో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందని పరిస్థితి నెలకొంది. విద్యార్థుల పరీక్ష ఫలితాలపై కూడా ప్రభావం ఉంటుంది. దశాబ్దాలుగా ఇన్‌చార్జ్ అధికారులతోనే పర్యవేక్షణ సాగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ ఎంఈఓలను నియామకం చేపట్టాలి.

– రుద్రపోగు శ్రీను, ఉపాధ్యాయుడు, ఎర్రుపాలెం

వైద్యులు అందుబాటులో ఉండాలి..



పశువులకు వైద్యం అదించేందుకు నిత్యం వైద్యులు అందుబాటులో ఉండాలి. కానీ ఇక్కడ పశువుల ఆస్పత్రుల్లో వైద్యులు లేక మూగజీవాలకు వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయన్నారు. రైతులకు వ్యాధుల పట్ల అవగాహన కూడా కల్పించడం లేదు. కనీసం ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వైద్యులను నియమించాలని రైతులు కోరుతున్నారు.

– చెట్ల శ్రీనివాసరావు, జీవాల పెంపకందారుడు, ఎర్రుపాలెం

విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్‌కుమార్


చింతకాని : అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి అజయ్‌కుమార్


బోనకల్ : గార్లపాడులో సర్పంచ్ నర్సమ్మకు శుభాకాంక్షలు చెబుతున్న మంత్రి పువ్వాడ

చింతకాని/బోనకల్: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. చింతకాని మండలం నాగులవంచలోని సొసైటీ ఆవరణలో నిర్మించిన గోదాం, ప్రొద్దుటూరు నిర్మించిన పల్లె దవాఖానా, ప్రాథమిక పాఠశాలలో మన ఊరు – మన బడి ద్వారా నిర్మించిన అదనపు తరగతి గదులను సోమవారం ఆయన ప్రారంభించారు. అలాగే, బోనకల్ మండలం గార్లపాడులో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కూడా మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ సమాజం బాగుండాలంటే విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి చెందాలన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం మనఊరు–మనబడి ద్వారా పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని.. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన కలెక్టర్ గౌతమ్‌ను ప్రశంసించారు. ఇక అన్ని ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు పల్లె దవాఖానాలు ఏర్పాటుచేస్తుండగా.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నామని తెలిపారు. కాగా, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ కుటుంబంపై కేంద్రప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నట్లు తీరును ప్రజలు గమనిస్తున్నారని మంత్రి చెప్పారు. ఇటీవల వర్షాలతో మొక్కజొన్న, తదితర పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని చింతకాని, బోనకల్ మండలాల్లో మంత్రి పువ్వాడను కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులతో పాటు రైతులు విన్నవించగా రైతులకు న్యాయం చేసేలా ప్రయత్నిస్తానని మంత్రి పువ్వాడ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు, కలెక్టర్ వీ.పీ.గౌతమ్, డీఎంహెచ్‌ఓ మాలతి, జిల్లా సహకార అధికారి విజయకుమారి, డీఈఓ సోమశేఖరశర్మ, పీఆర్ డీఈ కోటేశ్వరరావు, జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీలు కోపూరి పూర్ణయ్య, కంకణాల సౌభాగ్యం, ఎంపీడీఓలు శ్రీనివాసరావు, వేణుమాధవ్, తహసీల్దార్లు మంగీలాల్, శ్వేత, వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ మోదుగు శ్యాంసన్, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్, సర్పంచ్‌లు ఆలస్యం నాగమణి, తుడుం రాజేష్, దారెల్లి వెంకటనర్సమ్మ, కొమ్మినేని ఉపేందర్, వేణుతో పాటు గురిజాల హనుమంతురావు, నల్లమోతు శేషగిరిరావు, మునుకుంట్ల నాగరత్నం, పెంట్యాల భారతమ్మ, శ్రీనివాసరావు, అప్పారావు, వేమూరి ప్రసాద్, బందం శ్రీను, మల్లికార్జున్, మోదుగుల నాగేశ్వరావు, ఇటికాల శ్రీను, బ్రహ్మం, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ..


స్టేజీ పినపాకలో ఇళ్ల పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: మండలంలోని స్టేజీ పినపాక గ్రామంలో నిరుపేదలు స్థలాలను ఆక్రమించుకొని ఇళ్లు కట్టుకున్న సంగతి విదితమే. ఈ క్రమంలో సోమవారం 58 జీఓ ప్రకారం ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందించారన్నారు. తహసీల్దార్ నారపోగు అరుణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ సభ్యురాలు నంబూరి కనకదుర్గ, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఏఎంసీ చైర్మన్ రత్నం, పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి..

కారేపల్లి: మండలంలోని శాంతినగర్‌లో శ్రీకాళి కామాత దేవాలయం పూజారి కోటమ్మ (దేవుడమ్మ) ఆదివారం గుండెపోటుతో మృతి చెందింది. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ శకుంతల, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్, బన్సిలాల్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ పాండ్యా నాయక్, రమేష్, జ్యోతిమోహన్, సోనిజామ్లా, సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

పాలన మారాలి.. కాంగ్రెస్ రావాలి


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎర్రుపాలెం: కేంద్రంలో, రాష్ట్రంలో పాలన మారాలని, కాంగ్రెస్ రావాలని దేశ, రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా పీసీసీ, సీఎల్పీ పిలుపు మేరకు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు, యన్నం పిచ్చిరెడ్డి, మల్లెల లక్ష్మణరావు, దేవరకొండ వెంకటరత్నం, సగ్గుర్తి వెంకటనారాయణ, గుడేటి బాబురావు, బాణావత్ శ్రీనివాసరావు, దేవరకొండ శ్రీను, షేక్ జానీబాషా, నంద్రు జనార్దన్, దేవరకొండ ఏడుకొండలు, పార్శపు ప్రసాద్, మారపాక జమలయ్య, తదితరులున్నారు.

మధిరలో పలు రైళ్లకు హోల్టింగ్ ఇవ్వాలి

మధిర: కరోనా సమయంలో మధిర రైల్వే స్టేషన్‌లో హోల్టింగు నిలిపివేసిన పలు రైళ్లకు తిరిగి హోల్టింగ్ ఇవ్వాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన మంత్రి తన కార్యాలయం నుంచి మధిరలో దక్షిణ్, సింహపురి, పద్మావతి రైళ్లకు తిరిగి హోల్టింగ్ ఇవ్వాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి కార్యాలయానికి లేఖ రాసినట్లు సోమవారం శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో పలు రైళ్లకు హోల్టింగ్ సౌకర్యం కల్పిస్తారన్నారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అధికారుల పర్యవేక్షణ ఏది ?

కల్లూరు: పట్టణంలో వాటర్ ప్లాంట్ల మీద అధికారుల పర్యవేక్షణ కరువైందని ఐద్వా కల్లూరు మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి పేర్కొన్నారు. సోమవారం కల్లూరులోని ఒక వాటర్ ప్లాంట్‌లో తాగునీరు తీసుకురాగా ఆ నీటిని బాటిల్‌లో పోస్తే అందులో తోక కప్పలు, నాచు కనిపిస్తున్నాయని ఆరోపించారు. ప్లాంట్ యజమానులు తాగునీటి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తున్నారని వాపోయారు. దీంతో పాటు ఇండ్ల వద్దకు ఆటోలలో ట్యాంకులతో వచ్చే నీటిని పరిశీలించాల్సిందిగా ఆమె కోరారు.

క్షయవ్యాధిపై అవగాహన

కల్లూరు రూరల్: మండలంలోని పుల్లయ్య బంజరులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో పారామెడికల్ బృందంచే ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. టీబీనోడల్ పర్సన్ రామారావు వ్యాధిపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రీట్మెంట్, ల్యాబ్ సూపర్ వైజర్‌లు సురేష్, సంజుకుమార్, ఏఎన్ఎం నిర్మల, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 24 నుంచి ఆత్మీయ సమ్మేళనాలు


కల్లూరురూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ రఘు

వైరా: బీఆర్ఎస్ అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు వైరా నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఈ నెల 24 నుంచి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు వైరా ఎమ్మెల్యే రాములునాయక్ తెలిపారు. వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని మండలాల్లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాలను విజయ వంతం చేయాలని ఆయన సూచించారు. ఆదే విధంగా కేంద్రంలో మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు పెంచిన పెట్రోలు, గ్యాస్ ధరలకు నిరసనగా పలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

కల్లూరురూరల్/సత్తుపల్లిటౌన్: సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాలకు సిద్ధంగా ఉండాలని కల్లూరు మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీటీసీ సభ్యుడు కట్టా అజయ్‌కుమార్, సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.రఫీ, మున్సిపల్ చైర్మన్ మహేష్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, డీసీసీబీ డైరెక్టర్ లక్ష్మణరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఉమా, ఆత్మకమిటీ చైర్మన్ వాసు, మాధురి మధు, రవీందర్ రెడ్డి, రాము, అనీల్, రాఘవేందర్, విజయనిర్మల, పద్మజ్యోతి, ప్రవీణ్, నాగుల్‌మీరా, గఫార్, నాగలక్ష్మి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకు ప్రజా పలకరింపు

తల్లాడ: మండలంలోని మంగాపురం, అంబేద్కర్ నగర్, మల్సూర్‌తండా గ్రామాల్లో సోమవారం ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు పల్లె పల్లెకు ప్రజా పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాంగంగా ఇంటింటికీ తిరిగి ప్రజా సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో తెలుసుకున్నారు. కార్యక్రమంలో దుగ్గిదేవర వెంకట్‌లాల్, శీలం కోటారెడ్డి, దూపాటి భద్రరాజు, ఆదూరి వెంకటేశ్వర్లు, దిరిశాల దాసురావు తదితరులు పాల్గొన్నారు.

యజ్ఞతారెడ్డికి యూటీఎఫ్ నాయకుల సన్మానం

ఎర్రుపాలెం: ప్రపంచ కబడ్డీ పోటీలకు ఎంపికైన చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన యరమల యజ్ఞతారెడ్డిని సోమవారం జమలాపురం గ్రామంలోని శ్రీబాలాజీ భవనంలో యూటీఎఫ్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి, శాలువలతో సత్కరించారు. యజ్ఞతారెడ్డి ఎదుగదలకు కృషి చేసిన ఆమె తల్లిదండ్రులు విజయ నిర్మల–శ్రీనివాసరెడ్డి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అజయ్‌కుమార్, రాజారావు, వెంకటేశ్వరరావు ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


కల్లూరు ఐకేపీ కార్యాలయంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

మధిర/కల్లూరు/కారేపల్లి: పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పేస్కేల్ అమలు చేస్తూ, ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సెర్ప్ ఉద్యోగులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సోమవారం మధిరలోని స్థానిక వెలుగు కార్యాలయంలో, కల్లూరు ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం వెంకట్రామారావు ఆధ్వర్యంలో, కారేపల్లిలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు మంచి అవకాశం కల్పించిందన్నారు. ఆయా కార్యక్రమాలల్లో ఐకేపీ ఏపీఎం సురేంద్రబాబు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇర్ప సుహాసిని, సెర్ప్ ఉద్యోగులు రాంబాబు, మురళీకృష్ణ, అద్దంకి భారతి, అనీల్, సోందు, చైతన్య, బాలకృష్ణ, పుష్ప, గౌసియా, రాజేశ్వరీ, విజయలక్ష్మి, రమాదేవి కోటేశ్వర రెడ్డి, భారతి, సునీత, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు రాజ్యలక్ష్మి, శ్యామలాదేవి, వెంకట్రావమ్మ, వెంకటేశ్వర్లు, వెంకయ్య, రాధారుక్మిణి, ఎస్తేరు, ఆనందకుమారి, అపర్ణలక్ష్మి, వాణి, మండల సమాఖ్య శైలజ, షాజహాన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నిరసన దీక్ష


వైరా: నిరసన దీక్ష చేస్తున్న బీజేపీ నాయకులు

పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారంపై సత్తుపల్లి, మధిర, వైరా నియోజక కేంద్రాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి, లీకేజీలకు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లి: తహసీల్ ఎదుట..


మధిర: నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

భూములకు మార్కెట్ ధర చెల్లించాలి


వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

మధిర: గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి భూములు ఇవ్వాలంటే ఎకరానికి మార్కెట్ ధర ప్రకారం రూ.50 లక్షలు చెల్లించాలని బాధిత రైతులు అధికారులను కోరారు. ఖమ్మం నుంచి మధిర మండలం మీదుగా విజయవాడ వరకు నూతనంగా కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కోసం రైతుల నుంచి కావాల్సిన భూములను సేకరించేందుకు మండలంలోని ఆత్కూరు గ్రామానికి చెందిన బాధిత రైతులతో సోమవారం ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. ఈ రహదారి నిర్మాణానికి పలు గ్రామాల్లోని రైతుల నుంచి 1098 ఎకరాల భూములు సేకరిస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం భూ సేకరణ చట్టప్రకారమే పరిహారం నిర్ణయించామని ఆయన రైతులకు వివరించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు రైతులు మాట్లాడుతూ.. వ్యవసాయ భూములను వదులుకునేది లేదన్నారు. కేవలం ఈ భూమిని నమ్ముకొని మాత్రమే వ్యవసాయం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నట్లు ఆయనకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రైతు సంఘం నాయకులు ఆర్డీఓను కలిసి వినతిపత్రం అందజేశారు.

జన చైతన్య యాత్రను విజయవంతం చేయండి


ఏన్కూరు : ప్రచారజాతాను ప్రారంభిస్తున్న సీపీఎం నాయకుడు వీరభద్రం

మధిర/ఏన్కూరు/తల్లాడ: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యాన చేపట్టిన జన చైతన్య యాత్ర మంగళవారం ఏన్కూరుకు చేరుకోనుంది. ఈ మేరకు ఏన్కూరులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం తెలిపారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో యాత్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లడారు. మధిరలోని కృష్ణాపురం, మాటూరు గ్రామాల్లో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ పర్యటించి కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ యాత్ర మధిరకు బుధవారం చేరుకుంటుందని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. అలాగే, సాయంత్రం ఏడు గంటలకు యాత్ర తల్లాడకు చేరుకుంటుందని సీపీఎం నాయకుడు మాదినేని రమేష్ తెలిపారు. తల్లాడలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఈ సభకు సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశాల్లో సీపీఎం నాయకులు డి.నాగేశ్వరావు, ఏర్పుల రాములు, బానోతు బాలాజి, ఇటికాల లెనిన్, నండూరి శ్రీనివాసరావు, మనీష్, బీమా, జోగయ్య, రమేష్, తాతా భాస్కర్ రావు, ఐనాల రామలింగేశ్వర్‌రావు, నల్లమోతు మోహన్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, షేక్ మస్తాన్, పడకంటి మురళి, నాగేశ్వరరావు, యేసు, రత్నగిరి, గోపి తదితరులు ప్రారంభించారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి


కొణిజర్ల తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం ఇస్తున్న ఎన్డీ నాయకులు

మధిర: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ పరిశీలకుడు కూరపాటి వెంకటేశ్వర్లు, మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని మల్లారం, రొంపిమళ్ళ, జాలిముడి, రామచంద్రాపురం గ్రామాల్లో నష్టపోయిన పంటలను సోమవారం వారు పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతరావు, పుల్లారావు, సీతయ్య, శేఖర్ బాబు, నరేష్, విజయ్ ఉన్నారు.

ముదిగొండ: మండలంలోని అమ్మపేట, పమ్మి, చిరుమర్రి, మల్లన్నపాలెం గ్రామాల్లో అకాల వర్షాల వల్ల నేలవాలిన మొక్కజొన్న పంటలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సోమవారం మండల నాయకులతో కలిసి పరిశీలించారు. టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్‌బాబు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు భద్రారెడ్డి, నాయకులు రమేష్, భద్రారెడ్డి, నాగేశ్వరరావు, బిక్షం, అంజయ్య, రామకృష్ణ, ఆనందరావు, దర్మానాయక్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..

కొణిజర్ల: దెబ్బతిన్న పంటల సర్వే చేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ సీపీఎం ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐ (ఎంఎల్) ప్రజపంథా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు, డీటీలకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కంకణాల అర్జునరావు, పాశం అప్పారావు, షేక్ ఖాసీమ్, పఠాన్ ఖాసీమ్ ఖాన్, రామలక్ష్మణులు, ఉపేందర్, సత్యవతి, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, కొండలరావు, వడ్డె సత్యం, సోములు తదితరులు పాల్గొన్నారు.